సంపుటి - 6 డిసెంబర్ - 2022 సంచిక - 5

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.........................................3

క్రిస్మస్ పండుగకు పరిశుద్ధ గ్రంథ వాక్యాలతో సిద్ధపాటు....6

విశ్వాసి జీవిత సాక్ష్యం .........................................8

పునీత అంబ్రోసు .........................................10

బైబిల్ దర్శనం.............................................12

శుభవచనం బైబిల్ క్విజ్.................................15

ఇంద్రధనుస్సు...........................................17

ఏంజెల్స్ కార్నర్.........................................18


యువ స్పందన ............................................19

బైబిల్ దృశ్యమాలిక......................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు........................23










**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**


**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ఎబిన్
Mr. M. సత్యం
సిస్టర్ క్రిస్టీన CMC
Mrs. K. శ్రీలత
Mr. J. లూర్థు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల - 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**మనకొక శిశువు జన్మించెను.**

**మనమొక కుమారుని బడసితిమి.**

**అతడు రాజ్య భారము వహించును.**

**"ఆశ్చర్యకరుడైన సలహాదారు, బలాఢ్యుడైన దేవుడు,**

**శాశ్వతుడైన జనకుడు, శాంతి కరుడైన రాజు"**

**అని అతడికి పేరిడుదురు.**

**(యెషయా 9,6)**

అక్టోబర్ నెల

శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి

పి. బుచ్చన్న, రాంపూర్

రెండవ బహుమతి

ఆర్. రత్నం, రేపల్లివాడ

మూడవ బహుమతి

ఎమ్. సుందర్, ఇంద్రవెల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

అక్టోబర్ నెల

ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి

బి. నితిన్, రాంపూర్

రెండవ బహుమతి

ఎమ్. వైష్ణవి, మంచిర్యాల

మూడవ బహుమతి

బి. చరణ్, చంద్రపల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి



# తండ్రి గారి సందేశం....

## స్వార్థం కలిగి, నిరాశ్రయులను విస్మరించి క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సమంజసమా?

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

క్రిస్మస్ పండుగ క్రైస్తవ విశ్వాసంలోని గొప్ప అద్భుతాన్ని మరియు రహస్యాన్ని ఆవిష్కరిస్తుంది. సృష్టికర్త అయిన దేవుడు మానవునిగా మారడం, సర్వశక్తిమంతుడైన దేవుడు తల్లి లాలన పొందే శిశువుగా మారడం అనేది మానవుల ఆలోచనలకు, యుక్తికి, అవగాహనకు అతీతమైనది. పరలోకపు దేవదూతలు భూమిపైన బెత్లెహేములోని పశువుల పాకను అన్వేషించి దిగిన ఈ ప్రదేశంలో పరలోకం మరియు భూలోకం ఏకమైంది. దేవుడు ఆది సృష్టి ఐన ఏదెను తోటలో ఉన్నట్లుగా, ఈ పశువుల పాకలో మానవులు, జంతువులు, చెట్లు, జీవులతో పాటు సాక్షాత్తు దేవుడు ఉన్నాడు. శూన్యమైన ఏదెను తోట దేవుడు ప్రవేశించినందున మళ్లీ సజీవంగా మారిన రాత్రి. పాతనిబంధనలోని పుస్తకాలన్నీ ఈ మహా రహస్యాన్నీ చెప్పడానికి వ్రాయబడ్డాయి. ఈ మహా రహస్యాన్ని వివరించడానికే కొత్త నిబంధనలోని పుస్తకాలు వ్రాయబడ్డాయి. ఈ రహస్యం లేకపోతే, పవిత్ర గ్రంథమంతా సత్యదూరమయ్యేది.

**మనం యాదృశ్చికంగా జరుగుతున్నాయి అనుకున్న సంఘటనలను రక్షణ ప్రణాళికగా మార్చే దేవుడు**

చాలా మంది ఒకరినొకరు ఎవరికి వారు తెలియకుండా చేసిన కార్యములను దేవుడు రక్షణ ప్రణాళికగా మార్చిన మహత్తరమైన రోజే క్రిస్మస్. తన ప్రాభవాన్ని ప్రపంచానికి చాటడానికి, పన్నులు సేకరించడానికి జనాభా గణన చేపట్టాలని సీజరు చక్రవర్తి ప్రకటించాడు. చక్రవర్తికి తాను కూడా రక్షణ ప్రణాళికలో భాగమవుతున్నానని తెలియదు. రాజు ఆజ్ఞ ప్రకారం నిండు గర్భిని అయిన మరియమ్మతో యోసేపు అడవి, కొండా, వాగు మీదుగా ప్రయాణం చేయడం కష్టమనిపించినా వారు ముందుకు సాగారు. ప్రవక్త ద్వారా చెప్పబడిన ప్రవచనం నెరవేర్చడానికి ఈ ప్రయాణం జరుగుతున్నట్లు వారికి తెలియదు. యెరూషలేంలోని సత్రాల నిర్వాహకులు గర్భిణియైన స్త్రీని మరియు ఆమె భర్తను తరిమివేసినప్పుడు, వారు ప్రపంచంలోని అహంకారాన్ని, నిరాశ్రయుల పట్ల నిర్లక్ష్యతను ఏ మాత్రం ఇష్టపడని దేవుని ప్రణాళికలో భాగమని వారు భావించలేదు. దేవుడు సత్ర యాజమానుల నిరాకరణను కూడా తన ప్రణాళిక కోసం ఉపయోగిస్తున్నాడు. ప్రసవ వేదనతో మరియమ్మ తన తొలిచూలు కుమారుని కని పశువుల తొట్టిలో పరుండబెట్టినప్పుడు దానికి సాక్ష్యం వహిస్తున్న పశువుల పాకలోని జంతువులకు కూడా అక్కడ ఏమి జరుగుతుందో తెలియదు. కానీ మనుష్యావతార ప్రాముఖ్యతను మొదట గ్రహించింది పరలోకం. అందుకే పరలోక దేవదూతలు ఆనంద గీతాలతో అక్కడికి చేరారు. క్రిస్మస్ నేర్పించే ఈ గుణపాఠాన్ని మనం మరచిపోకుండా గుర్తుంచుకోవాలి. అనేక ప్రతికూలతలు, తిరస్కరణలు, నిర్లక్ష్యం వంటివి అన్ని

కలిసినా కూడా క్రిస్మస్ గురించిన దైవిక ప్రణాళిక నెరవేరింది.

**క్రిస్మస్ సందేశాన్ని ప్రకటించే చరిత్ర**

చరిత్ర క్రీస్తు పూర్వం (BC) మరియు క్రీస్తు శకం (AD)గా విభజించబడింది. ఈ సంవత్సరం 2022 అని చెప్పుకునే వాళ్లంతా కూడా తెలియకుండానే యేసు ప్రభుని గూర్చి ప్రకటిస్తున్నారు. యేసుక్రీస్తు పుట్టినప్పటి నుండి ఇన్ని సంవత్సరాలు అయిందనే సత్యాన్ని ప్రతి సంవత్సర కాలెండర్ ద్వారా మనము ప్రకటిస్తున్నాము. యేసు ప్రభుని పుట్టుకను గుర్తించకుండా చరిత్రను చెప్పలేము అనేది యదార్థం. నాస్తికులు, హేతువాదులు, నిరీశ్వరవాదులు కూడా సంవత్సరాన్ని ఉచ్చరించడం ద్వారా, చరిత్రను చెప్పడం ద్వారా క్రిస్మస్ సందేశాన్ని వారు చాటుతున్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ఈ రాళ్లే కాదు క్యాలెండర్లు కూడా నన్ను స్తుతిస్తాయి అనేది క్రీస్తు మాటకు ఉన్న శక్తి. ప్రతి క్యాలెండర్ ఒక సువార్త గ్రంథం కావడం క్రిస్మస్ మహిమ.

**నీతిమంతులకు భూమిపై శాంతి**

క్రిస్మస్ కరోల్‌లోని ముఖ్య విషయం దేవుని మహిమ మరియు మానవ శాంతి. దేవదూతలు నిర్వహించిన మొదటి క్రిస్మస్ కరోల్ దేవునితో పాటు మానవుని కూడా స్మరిస్తుంది అనేది నిజం. నిజమైన దేవుని ఆరాధన మనిషిని శాంతితో జీవించేలా చేస్తుంది అనేది క్రిస్మస్ కరోల్ సందేశం. దేవదూతల కీర్తనకు చారిత్రక నేపథ్యం ఉంది. అగస్టస్ సీజర్ చక్రవర్తి తనను తాను "భూమిపై శాంతిని కలిగించే దేవుడు" అనే బిరుదును తీసుకున్నాడు. తనను "భూమిపై శాంతిని కలిగించే దేవుడు" అని పొగడని వారిని నిర్దాక్షిణ్యంగా ఉరితీయడానికి సీజరు చక్రవర్తి వెనుకాడలేదు. శాంతి కోసం మనుష్యులను చంపే చారిత్రక నేపథ్యం మధ్య దేవదూతల క్రిస్మస్ కరోల్ జరుగుతుంది. దేవుడు అత్యున్నతమైన పరలోకంలో ఉన్నాడని, దేవుడు మాత్రమే భూమిపై శాంతిని నెలకొల్పగలడనే సత్యాన్ని దేవదూతలు గానం చేశారు. శాంతి అనేది క్రిస్మస్ సందేశం.

**గొఱ్ఱెల కాపరులు నేర్పిస్తున్న సందేశం**

యేసు ప్రభుని కనుగొన్న వారు ఆయనను ఆరాధించాలి. కానీ దీనితో సంతృప్తి చెందకూడదు. మరి ఏమి చేయాలి? ఈ విషయంలో గొఱ్ఱెల కాపరులు మనకు గొప్ప సత్యాన్ని నేర్పిస్తున్నారు. గొఱ్ఱెల కాపరులు యేసు ప్రభును కనుగొనటంతో, ఆరాధించటంతో సంతృప్తి చెందలేదు. "వారు శిశువును గురించి విన్న విషయముల నెల్ల వెల్లడించిరి. గొఱ్ఱెల కాపరులు వెల్లడించిన విషయములను వినిన వారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి." (లూకా 2,17-18) గొఱ్ఱెల కాపరులు యేసు ప్రభుని కనుగొన్నారు, ఆరాధించారు, సంతోషించారు, అంతేకాదు ఆ నిజమైన సంతోషాన్ని, సమస్త ప్రజలకు పరమానందాన్ని కలిగించే శుభ సమాచారాన్ని ఇతరులతో పంచుకున్నారు.

**స్వార్థం, అసూయ, నిరాశ్రయుల పట్ల నిర్లక్ష్యం వలన క్రిస్మస్ పుణ్యాన్ని కోల్పోయిన వారు**

దేవాది దేవుడైన యేసు క్రీస్తు జననం చాలా దగ్గరగా జరిగినా క్రిస్మస్ పుణ్యాన్ని అనుభవించలేకపోయిన రెండు వర్గాల గురించి పరిశుద్ధ గ్రంథంలో చూస్తాము. క్రిస్మస్ పుణ్యాన్ని ఆస్వాదించడంలో విఫలమైన మొదటి వర్గం హేరోదు రాజు మరియు అతని రాజమందిరంలోని వారు. రాజు మరియు అతని పరివారం బాలుడైన యేసులో శత్రు రాజును చూశారు. హేరోదు రాజు బాలుడైన యేసును చంపడానికి ప్రయత్నిస్తున్నాడు. పిల్లలందరిని

చంపించిన హేరోదు రాజు స్వార్థం, అసూయ, దౌర్జన్యం, అతనిపై శాశ్వతమైన చెడు ముద్రను వేసింది. అసూయ, స్వార్థమైన ఆలోచనలు, ప్రణాళికలు మరియు సిద్ధాంతాలు ఉన్న వారికి క్రిస్మస్ రహస్యం అర్థం కాదు. తమను తాము దేవుళ్లుగా భావించే నాస్తికులు, క్రైస్తవ విశ్వాస, సహవాస జీవితాన్ని విస్మరించే క్రైస్తవ కపటవాదులు, అందరిలో శత్రువును చూసే అసూయ కలిగిన వారు నేటి ఆధునిక ప్రపంచంలో హేరోదు రాజుకు ప్రతినిధులు. రక్షకుడు కూడా రక్షించలేని అసూయ, అహంభావం వారి ముఖ్య లక్షణం.

నగరంలోని సత్రపు యజమానులు మరియు గృహస్థులు రెండవ వర్గం. వారు యోసేపు మరియు మరియమ్మలకు ఆశ్రయాన్ని నిరాకరించి క్రిస్మస్ పుణ్యాన్ని కోల్పోయారు. తమ స్వంత సౌలభ్యం, స్వార్థం, సౌకర్యం మరియు ఆనందాన్ని మాత్రమే కోరుకునే వారు మానవ సంబంధాలను ఆర్థిక లావాదేవీలుగా మాత్రమే చూసే అనైతిక విలువలను ప్రోత్సహించే నేటి అత్యాధునిక లోకంలో సత్రపు యజమానులకు ప్రతినిధులు. ఇతరుల అవసరాలు, బాధలు చూడలేని వర్గం వీరు. మనకు తెలిసిన ఒక రోగి చికిత్స కొరకు, మందుల కొరకు డబ్బులేక ఇబ్బంది పడుతున్నాడని తెలిసి కూడా విందు కోసం, మద్యం కోసం వేలకు వేలు ఖర్చు పెట్టేవారు, ఇరుగుపొరుగున పెళ్లి చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆడపిల్లలను చూస్తూ కూడా సొంత ఇంటిలో చిన్న వేడుక కోసం లక్షలు వెచ్చించే వారు, నిరాశ్రయుల పట్ల ఏ మాత్రం జాలి, కనికరం లేని వారు, బీదవారికి పట్టెడన్నం కూడా పెట్టకుండా ఘనంగా క్రిస్మస్ పండుగ జరుపుకునే వారు, యేసు ప్రభు, యోసేపు, మరియమ్మలను నిరాకరించిన వారికి ప్రతినిధులు.

యేసు ప్రభుని స్వీకరించడానికి ఆత్మీయంగా సిద్ధపడకుండా, స్వార్థాన్ని వదలకుండా, సంఘ సహవాసంలో సజీవంగా ఉండకుండా, ఇతరులకు తోడ్పడకుండా, సహాయం చేయకుండా క్రిస్మస్ పండుగను జరుపుకోవడం కేవలం ఆచారం అవుతుంది అనేది చేదు నిజం.

కాబట్టి ప్రియ సహోదరులారా, ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా మనమందరం క్రీస్తు సంతోషాన్ని కోరుకోవటం మాత్రం కాకుండా ఆ సంతోషాన్ని ఇతరులతో పంచుకుందాం. క్రీస్తుని గురించి చాటి చెపుదాం. ఇతరులు క్రీస్తును కనుగొనే నక్షత్రంగా మనం మారుదాం. క్రీస్తుని గురించి తెలియని వారికి సువార్తను ప్రకటిద్దాం. స్వార్థాన్ని వదలి, నిరాశ్రయులకు, పేదవారికి, ఇతరులకు తోడ్పడుదాం. ఆ విధంగా నిజమైన క్రిస్మస్ పండుగను కొనియాడుదాం. మీకందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు





# క్రిస్మస్ పండుగకు పరిశుద్ధ గ్రంథ వాక్యాలతో సిద్ధపాటు

**25 వచనాలను నేర్చుకుందాం.......**

**డిశంబర్ 1, 2019**

తదుపరి ఆరవ మాసమున దేవుడు గబ్రియేలు దూతను గలిలీయ సీమ యందలి నజరేతు నగరమునకు పంపెను. ఆ దేవదూత దావీదు వంశస్థుడగు యోసేపునకు ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు పంపబడెను. ఆమె పేరు మరియమ్మ. (లూకా 1,26-27)

**డిశంబర్ 2, 2019**

దేవదూత "మరియమ్మా! భయపడకుము. నీవు దేవుని అనుగ్రహమును పొందియున్నావు". (లూకా 1,30)

**డిశంబర్ 3, 2019**

"ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కనెదవు. ఆ శిశువునకు 'యేసు' అని పేరు పెట్టుము". (లూకా 1,31)

**డిశంబర్ 4, 2019**

ఆయన మహనీయుడై, మహోన్నతుని కుమారుడని పిలువబడును. ప్రభువగు దేవుడు, తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకు ఇచ్చును. (లూకా 1,32)

**డిశంబర్ 5, 2019**

అంతట మరియమ్మ "ఇదిగో నేను ప్రభువు దాసిరాలను నీ మాట చొప్పున నాకు జరుగును గాక!" అనెను. (లూకా 1,38)

**డిశంబర్ 6, 2019**

తన సామ్రాజ్యమందు జనాభా లెక్కలు సేకరింపవలెనని సీజరు అగస్తు చక్రవర్తి ప్రకటించి అధికారులకు ఆజ్ఞ ఇచ్చెను. (లూకా 2,1)

**డిశంబర్ 7, 2019**

అందులో పేర్లు వ్రాయించు కొనుటకు ప్రజలందరు తమ తమ పట్టణములకు వెళ్లిరి. (లూకా 2,3)

**డిశంబర్ 8, 2019**

యోసేపు, దావీదు వంశస్థుడైనందున గలిలీయ సీమలో ఉన్న దావీదు పట్టణమగు బేత్లెహేమునకు జనాభా లెక్కలలో తమ పేర్లు చేర్పించుకొనుటకై వెళ్లెను. (లూకా 2,4-5)

**డిశంబర్ 9, 2019**

వారచట ఉన్నపుడు మరియమ్మకు ప్రసవ కాలము

సమీపించెను. మరియమ్మ తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండ బెట్టెను. ఏలయన వారికి సత్రములో చోటు లేకుండెను. (లూకా 2,6-7)

**డిశంబర్ 10, 2019**

ఆ ప్రాంతమున గొఱ్ఱెల కాపరులు రాత్రివేళ పొలములో గొఱ్ఱెల మందలను కాయుచుండిరి. (లూకా 2,8)

**డిశంబర్ 11, 2019**

దేవదూత వారెదుట ప్రత్యక్షమాయెను. ప్రభు మహిమ వారిపై ప్రకాశింపగా వారు మిక్కిలి భయభ్రాంతులైరి. (లూకా 2,9)

**డిశంబర్ 12, 2019**

దేవదూత వారితో ఇట్లనెను. "మీరు భయపడవలదు. సమస్త జనులకు పరమానందము కలిగించు శుభ సమాచారమును మీకు వినిపించెదను. (లూకా 2,10)

**డిశంబర్ 13, 2019**

"నేడు దావీదు నగరమున మీకు ఒక రక్షకుడు పుట్టెను. ఆయన క్రీస్తు, ప్రభువు". (లూకా 2, 11)

**డిశంబర్ 14, 2019**

"శిశువు పొత్తిగుడ్డలలో చుట్టబడి పశువుల తొట్టిలో పరుండబెట్టబడి ఉండుట మీరు చూచెదరు. ఇదే మీకు ఆనవాలు" అనెను. (లూకా 2,12)

**డిశంబర్ 15, 2019**

'మహోన్నత స్థలములో సర్వేశ్వరునికి మహిమ, భూలోకమున ఆయన అనుగ్రహమునకు పాత్రులగు వారికి శాంతి కలుగు గాక!' (లూకా 2,14)

**డిశంబర్ 16, 2019**

వారు వెంటనే వెళ్లి మరియమ్మను, యోసేపును, తొట్టిలో పరుండియున్న శిశువును కనుగొనిరి. (లూకా 2,16)

**డిశంబర్ 17, 2019**

"అతడు ఏలియా ఆత్మయును, శక్తియును కలవాడై ప్రభువునకు ముందుగా నడచును. తల్లి దండ్రులను, బిడ్డలను సమాధాన పరచును. అవిధేయులను నీతిమంతుల మార్గమునకు మరల్చును. ప్రభువు సన్నద్ధులైన ప్రజలను సమాయత్తపరచును" అనెను. (లూకా 1,17)

**డిశంబర్ 18, 2019**

మనకొక శిశువు జన్మించెను. మనమొక కుమారుని బడసితిమి. అతడు రాజ్య భారము వహించును. "ఆశ్చర్యకరుడైన సలహాదారు, బలాఢ్యుడైన దేవుడు, శాశ్వతుడైన జనకుడు, శాంతి కరుడైన రాజు" అని అతడికి పేరిడుదురు. (యెషయా 9,6)

**డిశంబర్ 19, 2019**

హేరోదు రాజు పరిపాలనా కాలమున యూదియా సీమయందలి బేత్లెహేము నందు యేసు జన్మించెను. అప్పుడు జ్ఞానులు తూర్పు దిక్కు నుండి యెరుషలేమునకు వచ్చిరి (మత్తయి 2,1)

**డిశంబర్ 20, 2019**

"యూదుల రాజుగా జన్మించిన శిశువెక్కడ? ఆయన నక్షత్రమును తూర్పు దిక్కున చూచి మేము ఆరాధింప వచ్చితిమి" అని అనిరి (మత్తయి 2,2)

**డిశంబర్ 21, 2019**

అంతట వారు ఆ గృహమున ప్రవేశించి, తల్లి మరియమ్మతో నున్న బిడ్డను చూచి సాష్టాంగపడి ఆరాధించిరి.

**డిశంబర్ 22, 2019**

పిదప తమ సంచులను విప్పి ఆ శిశువునకు బంగారము, సాంబ్రాణి, పరిమళ ద్రవ్యములను కానుకలుగా సమర్పించిరి. (మత్తయి 2,11)

**డిశంబర్ 23, 2019**

దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, తన ఏకైక కుమారుని ప్రసాదించెను. ఆయనను విశ్వసించు ప్రతివాడును నాశము చెందక నిత్య జీవమును పొందుటకై అట్లు చేసెను. (యోహాను 3,16)

**డిశంబర్ 24, 2019**

"ఇదిగో కన్య గర్భము ధరించి ఒక కుమారుని కనును ఆయనను 'ఇమ్మానువేలు' అని పిలిచెదరు" అని ప్రవక్తతో ప్రభువు పలకినది నెరవేరునట్లు ఇదంతయు సంభవించెను. "ఇమ్మానువేలు" అనగా "దేవుడు మనతో ఉన్నాడు" అని అర్థము. (మత్తయి 1,22-23)

**డిశంబర్ 25, 2019**

ఆ వాక్కు మానవుడై మనమధ్య నివసించెను. మేము కృపా సత్యములతో నిండిన ఆయన మహిమను చూచితిమి. అది తండ్రి యొద్ద నుండి వచ్చిన ఏకైక కుమారుని మహిమ. (యోహాను 1,14)



# విశ్వాసి జీవిత సాక్ష్యం

**గత సంచిక తరువాయి భాగం**


రెండువేల సంవత్సరాల క్రితం ఆరవ దశకంలో (క్రీస్తు శకం) రోమ పట్టణంలో క్రైస్తవుల మీద విపరీతమైన దాడులు జరిగాయి. క్రైస్తవులను కొట్టడం, బాధించడం, హింసించడం, నరకడం అదే వాళ్ళ జీవిత లక్ష్యంగా బ్రతుకుతున్నారు రోమా పౌరులు. వారికి అధికారుల అండదండలున్నాయి. అందులో ముఖ్యమైన వాడు నీరో చక్రవర్తి. ఆయన క్రైస్తవులను బాధించడం, అరెస్టు చేసి జైల్లో వేయడం, అత్యంత క్రూరంగా హింసించి చంపేవాడు. చంపేయడం లాంటివి చేసేవాడు. అసలు వారు క్రైస్తవులను చంపుతున్న విధానం చూస్తే క్రీస్తును అంగీకరించడానికి కూడ వణుకు పుట్టే కాలం అది. "అమ్మో! క్రీస్తును నమ్ముకుంటే మనల్ని కూడ అలా చంపుతారు. అసలు ఆ క్రైస్తవ్యమే మనకు వద్దు" అనుకునే వారు. వాళ్ళు పెడుతున్న చిత్రహింసలు చూసి చాలామంది క్రైస్తవ్యాన్ని వదులుకున్నారు. అసలు క్రైస్తవ్యాన్ని స్వీకరించడమే మానేశారు. అలాంటి సమయంలో పేతురు అనే ఒక వ్యక్తి మాత్రం చాలా బలంగా నిలబడ్డాడు. అదే రోము నగరంలో హతసాక్షి అయిపోయాడు. అప్పుడు పేతురు ఒక విషయాన్ని జ్ఞాపకం చేస్తాడు. 1 పేతురు 1,1 "చెదరిపోయిన వారికి శుభం" అని రాస్తాడు. అసలు చెదరిపోవడం అంటే ఏమిటి? ఆ రోజుల్లో అసలు క్రైస్తవ్యాన్ని ఒక చోట ఉండనీయలేదు. నలువైపుల పరుగు పెట్టించారు.

చాలా భయంకరమైన శ్రమలు. ఒక చోట నుండి ఇంకొక చోటికి అలా మరో చోటికి చెదరిపోయేవారు. ఎక్కడ దొరికితే అక్కడ చంపేసే పరిస్థితి ఉండేది. అయినా వారు తమ విశ్వాసాన్ని విడిచిపెట్టలేదు. తమ సాక్ష్యపు జీవితాన్ని కొనసాగిస్తూ ఉండేవారు. పేతురు గారు రెండవ పత్రిక వ్రాసే సమయానికి అది ఆయన చిట్ట చివరి దశ. 2 పేతురు 1,12లో చూస్తే "మన ప్రభువైన యేసు క్రీస్తు నాకు సూచించిన ప్రకారము" ప్రభువు పేతురు గారికి ఏదో సూచించారట, "నా గుడారమును త్వరగా విడిచిపెట్టవలసి వచ్చునని ఎరిగి" ఏమిటి ఆ గుడారము? శరీరము. ఆత్మ శరీరం అనే గుడారములో నివసిస్తూ, ఎప్పుడైతే ఆత్మ ఈ శరీరమనే గుడారము నుండి బయటికి వచ్చేస్తుందో శరీరం మన్నై పోతుంది. ఇంకా ఆ వాక్యములో "నేను ఈ గుడారములో ఉన్నంత కాలము నేను ఈ సంగతులను జ్ఞాపకము చేసి లేపుట న్యాయమని అనుకుంటున్నాను. నేను మృతిపొందిన తర్వాత నా నిర్గమను" నిర్గమము అంటే విడుదల, శరీరము అనే గుడారము నుండి ఆత్మ విడుదల పొందడం. అంటే పేతురు గారికి ఏమర్థమయిందంటే, ఇంకా కొన్ని దినాలలో తాను చనిపోబోతున్నాడని, ఇక తన సువార్త పరిచర్య ముగిసిపోయే సమయం ఆసన్నమౌతుందని, ఇన్నాళ్ళ ఆయన సాక్ష్యపు జీవితానికి ముగింపు రాబోతుందని, త్వరలో తను చనిపోబోతున్నాడని పేతురు గారికి అర్థమైపోయింది. నేను చనిపోయిన తరువాత మీరు నిత్యము దీన్ని జ్ఞాపకము చేసుకునే విధంగా జాగ్రత్తలు చేస్తాను. ముఖ్యంగా ఈ పత్రికను చదివితే అబద్ధ బోధల మీద, అబద్ధ ప్రవక్తల మీద, చాల హెచ్చరికలు కనిపిస్తాయి. క్రైస్తవ్యాన్ని అబద్ధ బోధలతో నింపేసి, అబద్ధపు ప్రవచనాలు చెప్పి క్రైస్తవ్యాన్ని అప్పటికే నాశనంలోకి నడిపించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. రెండవ అధ్యాయం మొత్తం అదే! చాల డైరెక్ట్‌గా, ఓపెన్‌గా పేతురు గారు రాశారు. ఎందుకంటే తాను చనిపోబోతున్నాడు కాబట్టి సంఘానికి ఈ సంగతులని తెలిపి, సంఘాన్ని జాగృతి పర్చాలి. తన జీవితపు సాక్ష్యాన్ని తను చనిపోయేలోపు పూర్తి చేసుకోవాలనే తపన ఈ అధ్యాయంలో కనిపిస్తుంది.

**(ఇంకా ఉంది)**

లూర్థుస్వామి,
బెల్లంపల్లి






# పునీత అంబ్రోసు

## (అమృత నాథుడు)

**(బిషప్, శ్రీసభ పండితుల పితామహుడు,
క్రొవ్వొత్తుల తయారీదారుడు,
తర్ఫీదుదారుల పాలక పునీతుడు మతసాక్షి
క్రీ॥శ॥ 340-397)**

పునీత అంబ్రోసు గారి చిత్రపటంలో ప్రక్కనే తేనెటీగల తొట్టెను కూడ చూపిస్తుంటారు. దీనర్థం ఆ తేనెటీగలవలె చురుకుగా తమ యొక్క జ్ఞానాన్ని తమ నోటి ద్వారా, కలం ద్వారా అందిస్తారని, ఆ విజ్ఞానం ఎంతో మధురంగా ఆధ్యాత్మిక పోషణలో తేనె బొట్టుల్లాంటివని. వారి చరిత్ర వ్రాసిన వారి కార్యదర్శి పాలినస్ గారు ఈ వర్ణను అద్భుతంగా వివరించారు. అంబ్రోసు గారిని అమృత నాథులవారని తెలుగులో పిలుస్తారు.


అంబ్రోసు గారు ఇటలీలోని త్రైయెర్ పట్టణంలో గొప్ప ధనికులు, ప్రముఖ రాజోద్యోగుల ఇంట క్రీ॥శ॥ 340లో ఉద్భవించారు. ఆ సమయంలో వారి తండ్రి గౌల్, బ్రిటన్, స్పెయిన్ దేశాలను తన పాలనా పరిధిలోగల 'గల్లియ' మండలపు ఉన్నత ప్రభుత్వ అధికారి. ఉత్తమ క్రైస్తవుడైన ఈయనకు మార్సెల్లీన, సటిరస్ తర్వాత అవురేలియస్ అంబ్రోసియస్ అనే ముగ్గురు సంతానం. వారి చివరి కుమారుడు ఆంబ్రోస్ బాల్యంలో ఊయలలో పరుండి నిద్రిస్తుండగా అకస్మాత్తుగా ఒక తేనెటీగల గుంపు వచ్చి ఆ పసివాని పెదవులు కండ్లపై వ్రాలాయి. భయకంపితురాలైన ఆయా అరపులకు వారి భవనంలోని పనిమనుషులు, ఆంబ్రోసు గారి తల్లిదండ్రులు, ఇరుగుపొరుగు వారి వచ్చి ఆ వింత దృశ్యం కళ్లారాచూశారు. కొంత సేపటికి ఆ తేనేటీగల గుంపు ఎగిరిపోగా ఎలాంటి హాని జరగకుండ బాబు నిద్రిస్తూనే ఉన్నాడు. "ఏదో గొప్ప కార్యాల కోసమే ఈ పిల్లవాడు ఎంచుకోబడ్డాడు" అని తండ్రి గట్టిగా చెప్పాడు.

అంబ్రోసు పసిప్రాయంలో క్రీ॥శ॥ 340లోనే వారి తండ్రి పరమపదించగా వారి పూర్వుల స్థలమగు రోమునగరానికి తల్లి తన బిడ్డలతో మాకాం మార్చింది. అంబ్రోసు గారికి 25 సం॥లు వయస్సు వచ్చే సరికి వివిధ విద్యాలయాల్లో లాటిను, గ్రీకు, సాహిత్యం, న్యాయశాస్త్రం, సంగీతంలో నిష్ణాతులయ్యారు. వారు కాని వారి పెద్దక్క గాని, అన్న సటిరస్‌గాని అప్పటికి జ్ఞానస్నానం పొందలేదు. కాని క్రైస్తవ కుటుంబంగానే పెరిగారు. ఏదొక బిషప్ గారు వారి ఇంటిని సందర్శించేవారు. వారి చేతికున్న పరిశుద్ధ ఉంగరాన్ని ముద్దిడే వారుకూడా. ఆ సమయంలో అంబ్రోసు గారు

"నేను కూడ బిషప్ అవుతాను" అని తమాషాకు అంటుండేవారు. అప్పుడు తన చేతి ఉంగరాన్ని కూడ ముద్దు పెట్టుకుంటారని అగ్ర ప్రాధాన్యం గౌరవం ఇస్తారని వారి భావన. అయితే క్రీ॥శ॥ 353లో అంబ్రోసు గారికి మరపురాని రోజులు. వారి పెద్దక్క మర్సెల్లీనగారు తమ జీవితాన్ని కన్యకగా ప్రభువుకు అంకితమైన రోజున మాటపట్టును స్వీకరింపజేసి వాటికను బసిలికా (పెద్ద దేవాలయం)లో ఉడుపుల నిచ్చిన సందర్భంగా లిబేరియస్ జగద్గురువులు హృదయాన్నద్దుకునే విధంగా గొప్పగా ప్రసంగించారు. కన్యా జీవిత విశిష్టతపై వారు చెప్పిన అనేక గొప్ప వాక్యాలను ఉటంకిస్తూ అంబ్రోసు గారును భవిష్యత్తులో ఈ దైవాంకిత కన్యత్వం యెడ విశేష ఉపన్యాసాలిచ్చారు. తమ అక్కగారి కోరిక మేరకు ఈ ప్రసంగాలన్నీ మూడు విభాగాలుగా "కన్సెర్నింగ్ విర్జిన్స్" (కన్య స్త్రీలకు సంబంధించి) అనే పుస్తకాలను తయారు చేయించారు. క్రీ॥శ॥ 364లో ఇటలీకి వలెన్‌టేనియన్ పశ్చిమార్థం ప్రాంతానికి, ఆయన సోదరుడు వాలెన్స్ తూర్పు ఇటలీ ప్రాంతానికి చక్రవర్తులుగా ఏలుబడి చేశారు. వారు ఆ రోజుల్లో క్రీ॥శ॥ 365లో అంబ్రోసుగారిని వారి అన్న 'సటి రస్' గారిని తమ అస్థాన న్యాయాధిపతులుగా నియమించుకున్నారు. వీరి హయాములో ప్రభుత్వంలో నెలకొన్న అనేక రుగ్మతులను తొలగించారు. నీతి, న్యాయాలు, పన్ను విధానంలోగల అణచివేత విధ్యానాలను సంస్కరించి ప్రజారంజకులుగా పేరు గడించారు.

క్రీ॥శ॥ 370లో అంబ్రోసు గారు ఆ రాజ్యంలో ఎమిలియ-లిగూరియా ప్రదేశానికి గవర్నరుగా నియమితులయ్యారు. అలాగే మరో ప్రాంతానికి వారి సోదరుడు సటిరస్ గారు గవర్నరుగా ఎంపికయ్యారు. అంబ్రోసు గారు తమ పదవీ బాధ్యతలు స్వీకరించడానికి మిలాను ప్రధాన నగరంకు ప్రయాణమైనప్పుడు వారిపైగల రాజ ప్రతినిధి ప్రోబస్ గారు "వెళ్లు నీవొక న్యాయాధిపతిగా కంటె ఒక బిషప్‌గా పరిపాలన సాగించు" అని ప్రవచించారు. క్రీ॥శ॥ 323 ప్రాంతంలో అరియస్ అనే గురువు యేసు దైవాత్వాన్ని అంగీకరించక యేసు తగిన సమయంలో మానవోద్ధరణకై దేవుడు తయారు చేసిన ఒక మహనీయ మనిషి మాత్రమేయని, కాని యేసు మానవులకంటే ఎక్కువ, దేవుని కంటే తక్కువ. యేసు నిత్య జీవమిచ్చువాడు కాదు గాని దేవుని రాజ్యం చేరుకొన మార్గం చూపినఘనుడు మాత్రమేయని వితండవాదంతో క్రొత్త క్రైస్తవమత సిద్ధాంతం బోధింపసాగారు. కొందరు గురువులు డీకనులు కూడ అపమార్గం పట్టిన గందరగోళ పరిస్థితుల్లో కొందరు రాజులుకూడ అరియస్ క్రైస్తవంకు వత్తాసుపలికి ఆధ్యాత్మిక పాలన చేసే కతోలిక బిషప్‌లను త్రోసివేసి ఆ స్థానంలో వారి అనుకూలమైన అరియస్ సిద్ధాంత బిషప్‌లను నియమించుకున్నారు. రోము నగర జగద్గురువులు ఇందుకు అంగీకరిచలేదు. కాని మిలాను నగరానికి అరియస్ బిషప్ అయిన జౌగ్జెంతియస్ అనే వ్యక్తి నియమితుడై 20 ఏళ్లు ఉన్నాడు. అరియస్ వాదులందరూ పదవీ భ్రష్టులేయని పోపు గారు ప్రకటించారు.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**




**గత సంచిక తరువాయి భాగం**

యేసు ప్రశ్నకు అపవిత్రాత్మ దాని పేరు 'దళము' అని సమాధానమిస్తుంది. దళము అనగా రోమా సైనికుల విభాగములో 4లేక6వేల సైనికుల సముదాయము. యేసు కాలంలో పాలస్తీనా పరిసర ప్రాంతములలో రోమా సైనికుల దళములున్నవి. అనాడు పాలస్తీనా పరిసర ప్రాంతములు రోమీయుల పాలనలో ఉన్నాయి. దుష్టవక్తులు ఒక గుంపు అని తెలుస్తుంది. గుంపుగా ఉన్న ఈ దుష్టశక్తి హింస, అరాచకము చేయుచున్నది. అదే పరిస్థితిలో దయ్యము పట్టినవాడున్నాడు. ఆ దుష్టశక్తిచే ఆవహించ బడియున్నాడు. యేసు సాతానును కేవలం ఒక దుష్టాత్మగా ఎదుర్కోవటం లేదు. గుంపుగా, మందగానున్న సాతాను శక్తులనన్నింటిని సవాలు చేస్తున్నాడు, ఎదుర్కొంటున్నాడు. విజయం సాధిస్తున్నాడు. అందుకు అపవిత్రాత్మ పేరున ప్రశ్నిస్తున్నాడు. పేరు తెలుసుకొనుట ద్వారా వాటి అంతర్గత స్వరూపం తెలుసుకున్నాడు. వాటి మీద ఆధిపత్యం సాధించాడు. ఈనాడు మనం గమనించవలసినది ఇదియే. ఏ మానవరుగ్మతయైన అనేక కారణముల వలన కలుగజేయబడుచున్నది. శారీరకము, మానసికము, సామాజికము, ఆధ్యాత్మికమైన కారణములు. ఇవన్నీ కూడా మనిషిని పతనం చేయగలవు. ఈ దుష్టశక్తులన్నిటి మీద యేసు విజయాన్ని సాధించాడు.

ఈ స్వస్థతలో ప్రజల ప్రతిస్పందన మనము ఆలోచించవలసిన విషయము. దయ్యము పట్టినవాడు

మరలా మనిషిగా మారుట చూచి సంతోషించుట కంటే తమ పందులు నీట మునిగి చనిపోయిన దాని గురించి విచారించారు. యేసును తమ ప్రాంతం విడిచిపొమ్మని ప్రార్థించారు. యేసు సన్నిధిని వారు భరించలేకపోయాడు. దయ్యము పట్టిన వ్యక్తి కూడ స్వస్థతకు ముందు యేసు సన్నిధిని భరించలేకపోయాడు. యేసును విడిచిపొమ్మని కోరాడు. ప్రజలకు కూడ ఆర్థికపరమైన, లాభపరమైన, భౌతికపరమైన వాంఛలు పట్టుట వలన యేసు సన్నిధిని భరించలేకపోయారు. నష్టం జరిగిందని యేసును విడిచిపొమ్మని కోరారు. ఈనాడు కూడ లోకాశలతో వ్యామోహాలతొ, ధనాశలతో బంధింపబడిన వ్యక్తులు యేసు సన్నిధిని భరించలేరు. యేసును దూరంగానే ఉంచుతారు. ప్రభువు ప్రజల కోర్కెను మన్నించి అక్కడి నుండి వైదొలగాడు. ఈ విధంగా విశ్వాసముతో, స్వేచ్ఛగా ప్రభువు వద్దకు వచ్చు వ్యక్తులను వారిని పట్టి బాధిస్తున్న ఏ దుష్టశక్తి నుండియైనను విముక్తి కలిగిస్తాడు.

చివరకు మనము గమనించవలసిన విషయము స్వస్థుడైన వ్యక్తి విధేయత. యేసు వెంట వెళ్ళాలని అభిలషించినను యేసు మాటను గౌరవించి యేసు తనకు చేసిన మేలును తన ప్రాంతములో వారికి ప్రకటింపసాగాడు. మనం కూడ యేసు మన జీవితంలో చేసిన మేలులను మన బంధుమిత్రులలో, ఇరుగుపొరుగులో ప్రకటించాలి. ఆయన కృపకు సాక్షులుగ నిలవాలి. ప్రతి ఒక్కరికి దేవుని ఆజ్ఞ ఒక్కొక్క విధంగా వస్తుంది. అందరికి, అన్నింటిని వదలి వేద ప్రచారము చేయడం రాకపోవచ్చు. కాని అందరికి ప్రభువు చేసిన మేలులను, రక్షణను తమ వారిలో, తమ ప్రాంతములో సాక్షులుగ నిలిచే అవకాశం, అవసరం ఉంది. అదే స్వస్థుడైన వ్యక్తి మనకు నేర్పే సందేశము.

### 4.7 యాయీరు కుమార్తె - రక్తస్రావ రోగస్థురాలు 5:21-23

ఈ విభాములో మార్కు యేసు చేసిన రెండు అద్భుతములను వివరించాడు. ఒక అద్భుత వివరణలో ఇంకొక అద్భుతం వివరించాడు. 5:21-24 వచనములలో యాయీరు కుమార్తె సంఘటనను ప్రారంభించిన మార్కు 25-34 వచనములలో రక్తస్రావ రోగి స్వస్థతను వివరించాడు. మరలా 35-43 వచనాలలో యాయీరు కుమార్తె ప్రాణదానంతో ఈ విభాగము ముగించాడు. ఈ రెండు సంఘటనలలో కూడా యేసు చేసిన అద్భుతం లేక స్వస్థత స్త్రీల కొరకే. ఒకరు 12 సంవత్సరములు కలిగిన యాయీరు కుమార్తె. ఇంకొకరు 12 సంవత్సరముల నుండి రక్తస్రావంలో బాధపడుతున్న స్త్రీ. ఈ ఇరువురు కూడా మానవరీతిలో స్వస్థత పొందలేని స్థితిలో ఉన్నవారే. ఇరువురి స్వస్థతలో కూడా విశ్వాసమే ప్రాధాన్యతను సంతరించుకుంది. విశ్వాసము ద్వారానే వారు యేసు నుండి స్వస్థత పొందారు. యేసుకు మానవుని బాధించు ఏ రోగమునైనను స్వస్థత పరచగల శక్తి, మరణం నుండి సైతం జీవంతో లేపగలిగిన శక్తికలదు. ఆయన దైవకుమారుడు. యాయీరువలె, రక్తస్రావ స్త్రీ వలె ప్రతి ఒక్కరూ యేసును విశ్వాసంతో సమీపించాలి. అపుడు ప్రతి ఒక్కరు కూడ "నీవు ఏ మాత్రం అధైర్యపడకుము. విశ్వాసం కలిగి ఉండుము" (36 వచనం) "నీ విశ్వాసం నిన్ను స్వస్థపరచెను. ఆరోగ్యవతివై సమాధానంతో పోయిరమ్ము" (34 వచనం) అన్న యేసు అభయవాక్కు, వాగ్దానం వినగలరు.

## దేవుడు తన మౌనాన్ని ఛేదించిన సమయం (లూకా 1:5-25)

పాతనిబంధనలోని చివరి వచనం మలాకీ 4:4-5లోని ప్రవచనం. ప్రవక్త ఏలీయా మళ్లీ వచ్చి మానవాళిని దేవుని ఉగ్రత నుండి రక్షించడానికి పశ్చాత్తాప సందేశాన్ని అందిస్తాడని మలాకీ ప్రవచించాడు. ఈ ప్రవచనం తరువాత దాదాపు 400 ఏళ్లపాటు ప్రవచన చరిత్ర మౌనంగా ఉండిపోయింది. ఈ నాలుగు వందల సంవత్సరాలు-స్వర్గం మరియు భూమి మధ్య సంభాషణ తెగిపోయిన సమయం. ఇస్రాయేలీయుల విశ్వాస జీవితంలో అంతటా నిశ్శబ్దత ఆవరించిన భయానక కాలం. స్వర్గం నుండి ఒక దేవదూత బలిపీఠం సమీపంలోని జకర్యా వద్దకు వచ్చినప్పుడు నాలుగు వందల సంవత్సరాల నిశ్శబ్దం విచ్ఛిన్నమైంది. పాత నిబంధన ఆగిన చోటు (మలాకీ 4:4-5) నుండి లూకా ప్రారంభమవుతుంది. లూకా సువార్త కొత్త నిబంధనలో మూడవ పుస్తకం అయినప్పటికీ, ఇది పాత నిబంధనకు ప్రత్యక్ష కొనసాగింపుగా వర్ణించదగిన లూకా సువార్త. ఏలీయా రెండవ రాకడ గురించి మలాకీ ప్రవచనాన్ని నెరవేరుస్తూ, ఏలీయాగా విశ్వసించబడే బాప్తిస్మ యోహాను పుట్టుకను సువార్తికుడు తెలియజేస్తున్నాడు. వినయపూర్వకమైన ప్రారంభం, యుద్ధాలు, రాచరికాలు, సామ్రాజ్య శక్తులు, ప్రత్యర్థుల గురించిన పాత నిబంధన చరిత్ర కొత్త నిబంధనలోకి వచ్చేటప్పటికీ అతి సాధారణ యాజక దంపతులతో ప్రారంభమవుతుంది. ఏకాగ్రత, లూకా జెకర్యా యొక్క దయనీయ స్థితికి నిగూడంగా వివరిస్తున్నాడు.

1. జెకర్యా యూదయ కొండ ప్రాంతంలో నివసించగా, ఉన్నత మరియు ప్రభావవంతమైన యాజకులు యెరూషలేము మరియు యెరికోలో నివసించారు. అక్కడి నుండి ఉన్న వారికే సమాజంలో విలువ స్థానం ఉంది.

2. ఈ యాజక దంపతులు వృద్ధులు మరియు సంతానం లేని వారు. వంధ్యత్వం ఘోరమైన పాపానికి దేవుని శిక్షగా భావించిన యూదుల సంప్రదాయంలో ఈ వృద్ధ దంపతుల ఆధ్యాత్మికత నిర్లక్ష్యం చేయబడింది.

సామాజికంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా, ఆరోగ్యపరంగా అందరిచేత నిర్లక్ష్యానికి గురైన ఈ దంపతులను వెదుక్కుంటూ నాలుగు వందల సంవత్సరాల విరామం తర్వాత దేవదూత రావడం ఓ అద్భుతం. దేవుడు స్వర్గం నుండి చూసినప్పుడు తగ్గించుకున్న వారినే చూస్తాడు. స్వర్గం కంటే ఉన్నతంగా భావించే వారిని దేవుడు గౌరవించడు, చూడడు.

జెకర్యా అహరోను వంశానికి చెందినవాడు అనే సూచన కూడా గమనించదగినది. అహరోను పాత నిబంధనలో మోషే ప్రతినిధి మరియు సహాయకుడు. కొత్త నిబంధనలో మోషే అయిన క్రీస్తుకు త్రోవను సిద్ధము చేయువాడైన బాప్తిస్మ యోహాను కూడా అహరోను వంశానికి చెందటం సముచితమే.

**తరువాయి భాగం వచ్చే సంచికలో**

# శుభవచనం బైబిల్ క్విజ్

**నహూము 1-3, హబక్కూకు 1-3, జెఫన్యా 1-3 అధ్యాయాలు**

పేరు .......................... ఇంటి పేరు...................... విచారణ ...........................

ఫోన్ నెంబర్...............................

## 1. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

1) మీ తరపున మీరు కీర్తికి బదులుగా ............................................. తెచ్చుకొందురు.

2) సజీవుడను .......................................... దేవుడనైన నేను బాస చేయుచున్నాను.

3) ........................................................ నీ నేత్రములు చెడును చూడజాలవు.

4) మనిషికి ........................................................ మోసకరము.

5) అతని ............................................................ వలన మీకు విజయము కలుగును.

6) ప్రభువు ............................ అతడు తన .........................ఆపదల నుండి కాపాడును.

7) కాని ................................................... తన పవిత్ర మందిరమున ఉన్నాడు.

8) అదిగో! ..................................... తెచ్చుదూత కొండల మీద నుండి పరుగెత్తుకొని వచ్చుచున్నాడు.

9) దుష్టులు ................................................ అణగ ద్రొక్కుచున్నారు.

10) ఆ రోజున నేను అన్యదైవములను ............................................. శిక్షింతును.

11) అప్పుడు నేను అన్యజాతి ప్రజల ........................................ మార్తును.

12) రాజ ప్రసాదము .......................................................... నిండిపోయినది.

13) కాని ....................................................... భక్తి విశ్వాసముల వలన జీవింతురు.

14) ప్రభువు .......................................................... తీర్పు రోజు సమీపించినది.

15) నీ ................................................... ఆకసము నందలి చుక్కల కంటెనెక్కువగా వ్యాప్తించిరి.

16) మీ ..................................................... మీ కుటుంబమునకు అవమానము తెచ్చెను.

17) దాని ...................................................... తెలియని వారు నిజాయితీ లేనివారు.

18) ప్రభువు సులభముగా ....................................................... సంపన్నుడు.

19) మీరూహింపక మునపే మీ ..................................................... మేల్కొందురు.

20) ...................................................... మహా తీర్పు దినము సమీపించినది.

21) సర్వోన్నతుడైన ప్రభువు నాకు ............................................................ నొసగును.

22) ...................................................... నీ దండనమును తొలగించెను.

23) ......................................................... మిగిలియున్న వారు ఎవరికిని కీడు చేయరు.

24) వారికి కలిగిన అవమానమును ............................................ మార్తును.

25) నేను చెదరిపోయిన ....................................... మరల ఇంటికి కొని వచ్చుకాలము వచ్చుచున్నది.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ డిసెంబర్ నెల 28వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: జెకర్యా 1-14 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

“మరియమ్మ తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండ బెట్టెను. ఏలన, వారికి సత్రములో చోటు లేకుండెను” (లూకా 2,7) మన దేవుడైన యేసు ప్రభు పశువుల పాకలో జన్మించాడు. యేసు ప్రభు తెలిపే ఈ సందర్భాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................**

**సూచన :**

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ డిసెంబర్ నెల 28వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

## ప్రియమైన చిన్ని బిడ్డలారా!

చిన్నారి బాలయేసుని జన్మదినం కొనియాడడానికి మనం సిద్ధమవుతున్న రోజులు ఇవి. మనం తయారుచేసే పశువుల పాకలో మాత్రం కాకుండ మన హృదయములో కూడ బాలయేసు జన్మించాలని మనం ప్రార్థిద్దాం. ఆయన పుట్టుక, మనకు ఆనందం కలుగజేస్తుంది. బాలయేసు జననం మనకు ఆనంద దాయకం అని పవిత్ర గ్రంథం సెలవిస్తుంది.

"తనకు ప్రధానము చేయబడినట్టియు, గర్భవతియునైన మరియమ్మనుకూడ వెంటబెట్టుకొని వెళ్ళెను" (లూకా 2,5). బాలయేసు పుట్టుక సందర్భమున దేవదూతలు సమస్త ప్రజలకు అందించిన గొప్ప సందేశం ఇది. బాలయేసు రాకడ పరమానందం కలుగజేస్తుంది కాబట్టి, ఆయన మన హృదయములోనికి రావాలని మనం ప్రార్థిద్దాం.

ప్రియమైన చిన్న బిడ్డలారా! బాలయేసు మన మనసులో జన్మించాలంటే మనం మన హృదయాన్ని సిద్ధం చేయాలి. "చిన్నారి బాలయేసువా, మీరు నాలో జన్మించడం నా కిష్టమే, నాలో జన్మించండి" అనే ప్రార్థన ఎల్లప్పు ఉండాలి. మనం జరుపబోయే ఈ క్రిస్మస్ పండుగ, చిన్నారి బాలయేసు మనలో జన్మించడానికి ఒక్క మంచి అవసరంగా మారునుగాక. అందరికి Happy Christmas



# ఇహలోక జీవిత గమ్యం

యవ్వనస్తులారా! క్రైస్తవులమైన మనందరి చిరకాల ఆశ "కాని మనము పరలోక పౌరులము. దివి నుండి మన రక్షకుడు ప్రభువగు యేసు క్రీస్తు రాకడపై మనము ఆతురతతో వేచి ఉన్నాము" (ఫిలిప్పీ 3,20).

సహోదరులారా! పరలోక రాజ్యాన్ని చేరుకోవడం అనేది మనందరి జీవిత గమ్యం. ఈ లోక జీవితం అనేది మనందరికి ఒక పరీక్ష వంటిది, పరలోక రాజ్యాన్ని చేరుటకు ఒక నిచ్చెనవంటిది అని మనకు తెలుసు. మనము పరలోక రాజ్యము యొక్క పౌరులమని దేవుడు మనతో మాట్లాడుతూ మనపై తనకున్న ప్రేమను చాటుతున్నారు. కాని, "ఆ పరలోక పౌరత్వం పొందుటకు కావాల్సిన అర్హత మనకు ఉందా?" అని మనలను మనము ఆత్మ పరిశీలన చేసుకోవల్సిన అవసరం ఎంతో ఉంది. మన ఈ జీవిత ప్రయాణం గడ్డిపోచవంటిది, నీటి బుడగ వంటిది "మీ జీవితము రేపు ఎట్లుండునో మీకు కూడా తెలియదు కదా! ఏలయన, మీరు ఈ క్షణము నుండి, మరుక్షణములో అదృశ్యమయ్యెడి పొగమంచు వంటివారు (యాకోబు 4,14). ఈ లోకంలో మనతో పాటు పయనించి, మనతో పాటు జీవితాలను గడిపిన ఎంతో మంది రెప్పపాటు క్షణంలో మనలను వీడిపోవటం మనము చూస్తున్నాము. ఈ లోక జీవితమనేది అశాశ్వతమైనది. అది క్షణంలో అదృశ్యమయ్యే పొగమందు వంటిది నేడు సజీవుల లెక్కలో ఉన్న మనము రేపు ఎట్లుండునో మనకు తెలియదు కదా? అని యాకోబు గారి లేఖ ద్వారా దేవుడు మనతో మాట్లాడుతున్నారు.

ఈ లోకంలో మన చివరి గడియ ఎప్పుడో మనకు తెలియదు, మరి ఆ చివరి గడియ వచ్చినపుడు దానిని స్వీకరించుటకు నీవు సిద్ధముగా ఉన్నావా? "ప్రభూ! ప్రభూ! అని నన్ను సంబోధించు ప్రతివాడు పరలోక రాజ్యములో ప్రవేశింపడు కాని, పరలోక మందలి నా తండ్రి చిత్తానుసారముగా వర్తించువాడే పరలోక రాజ్యమున ప్రవేశించును" (మత్తయి 7,21).

కాబట్టి మనము కేవలము మన మాటల ద్వారా కాకుండా దేవుని చిత్తానుసారంగా జీవించుటకు ప్రయత్నించి దేవుని చేరుకొనుటకు ప్రయత్నించాలి. కాని, మానవులమైన మనము కొన్ని సార్లు వీటన్నింటిని మరచి శాశ్వతమైన దాని కొరకు కాకుండా అశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వ్యామోహాలకు బానిసలమై వాటి కొరకు పరుగెడుతుంటాము. కొన్ని సార్లు ఈ అశాశ్వతమైన సంపదను ఆశిస్తూ శాశ్వతమైన దానిని కోల్పోతుంటాము. అందుకే ప్రభూ మనతో "లోకమంతా సంపాదించి ఆత్మను కోల్పోతే లాభమేమి?" అని అంటున్నారు. కాబట్టి ఈ మంగళవార్త కాలంలో ప్రవేశించి క్రీస్తు జయంతిని జరుపుకొనుటకు సిద్ధమవుతున్న మనందరము మన హృదయాలను పరిశీలించి ఆత్మ పరిశీలను చేసుకుందాం. కేవలం ప్రభూ! ప్రభూ అని పెదవులతో పిలిచేవారిమి కాకుండా దేవుని చిత్తానుసారంగా జీవించి ఇహలోక జీవితం అనే ఈ పరీక్షలో మనమంతా ఉత్తీర్ణులవుటకు మరియు మన జీవితపు చివరి గడియను స్వీకరించుటకు సిద్ధముగా ఉండేలా సహాయపడుమని చిన్నారి బాలయేసును ప్రార్థిస్తూ మన గమ్యమైన పరలోకమును చేరుటకు ప్రయత్నించుదాం.

ఫిలోమిన అంతోని

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/–లు, రెండవ బహుమతి రూ॥ 8,000/–లు, మూడవ బహుమతి రూ. 6,000/– సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


యెహోవా ఆజ్ఞ ప్రకారం తన కర్రను సముద్రముపై చాచాడు.
????
ఇశ్రాయేలీయులను వెంటాడుతూ ఈజిప్తీయులు నడిసముద్రములోనికి రాగా....
!!!!


బానిసత్వను నుండి విడుదల పొందిన ఇశ్రాయేలీయులు దేవున్ని స్తుతించారు. మోషే సోదరి మిరియాం పాటలు పాడుతూ వారికి ముందు నడిచింది.
యెహోవాను స్తుతించండి ఆయను మన దేవుడు నిరంతరం ఆయనే మహారాజు
అన్నం, నీళ్ల లేక ఎడారిలో తిరిగారు. మోషేను గూర్చి వాళ్లు గొణిగారు. కోరా నాయకత్వంలో తిరుగుబాటు చేశారు.
ఆకలికి చస్తున్నాం దాహంతో అలమటిస్తున్నాము. మేము చావడానికా ఇక్కడికి మమ్ము తెచ్చావా?
యెహోవా మనకు అన్నము, నీళ్ల ఇస్తాడు.
యెహోవా ఆజ్ఞ ప్రకారం “మోషే” బండను కొట్టాడు... నీళ్ల ప్రవహించాయి.
!!!!

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

## మీకా 1-7 అధ్యాయాలు

1). పవిత్ర (1,2)

2). ఐగుప్తు నుండి (6,4)

3). దేవుని (6,8)

4). ప్రభువు (7,7)

5). కలకాలము, దేవుని (4,5)

6). విగ్రహములను (1,7)

7). ఆత్మతోను, శక్తితోను (3,8)

8). ద్రోహముగా (7,9)

9). పాలుతేనేలు (7,14)

10). బలముతోను ప్రభావముతోను (5,4)

11). శాంతిని (5,5)

12). సమరియాను (1,6)

13). గొఱ్ఱెల (2,12)

14). కాలము (3,4)

15). ప్రజల (7,18)

16). ప్రభువు (5,7)

17). దేవుడు (2,13)

18). వాక్కు (4,2)

19). పేదలను (6,12)

20). స్నేహితులను (7,5)

21). దుష్టవర్తనము (7,13)

22). ప్రభువునకు (6,9)

23). కూడబెట్టు (6,14)

24). దేవునిపై (1,5)

25). పన్నాగమును (2,1)

**వచ్చే నెల పాఠ్యాంశం: జెకర్యా 1-14 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com